www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 08 | శనివారం | 03 - 05 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ రోజు క్రికెట్ టోర్నమెంట్



3

- నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా గాంధీ,రాహుల్ గాంధీలకు ఢిల్లీ కోర్టు నోటీసులు
- సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది.
- నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు జారీ చేసింది. ఛార్జిషీట్‌పై అవతలి పక్షంవారు తమ వాదనాలను వినిపించే హక్కు ఉంటుందని పేర్కొంది.



# సోనియా, రాహుల్‌కు కోర్టు నోటీసులు

తొలిఅడుగు, హైదరాబాద్ : నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసుకు సంబంధించిన పీఎంఎల్ఏ కేసులో ఈడీ ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు విచారణకు స్వీకరించింది. చార్జిషీట్‌కు సంబంధించిన కేసును విచారించడానికి నిందితులైన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా ఇతర నిందితులు కోర్టుకు హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3 మరియు 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. కాంగ్రెస్ నాయకులు సామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు కూడా నిందితులుగా ఉన్నారు.నేషనల్ హెరాల్డ్ అనేది 1938లో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన చారిత్రక వార్తాపత్రిక. యంగ్ ఇండియన్ లిమిటెడ్ (వైఐఎల్) ద్వారా ఏజేఎల్‌కు చెందిన రూ.2,000 కోట్ల విలువైన ఆస్తులను కేవలం రూ.50 లక్షలకు సోనియా, రాహుల్ గాంధీ కొనుగోలు చేశారని ఈడీ అభియోగాలు మోపింది. వైఐఎల్?లో రాహుల్?కు 38శాతం, సోనియాకు 38శాతం షేర్లు ఉన్నాయి. ఏజేఎల్‌కు చెందిన 99 శాతం షేర్లను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు బదిలీ చేశారు. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమన్నది ఈడీ ప్రధాన ఆరోపణ.



భారత్‌కు అమెరికా భారీగా

## సైనిక సహాయం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తత మధ్య, భారత దేశం అమెరికా నుండి భారీగా సైనిక సహాయం పొందబోతోంది. భారతదేశానికి 131 మిలియన్ డాలర్ల విలువైన యుద్ధ పరికరాలు, లాజిస్టిక్స్ సరఫరా చేసే ప్రతిపాదనను అమెరికా

2

డిగ్రీ అర్హతతో యూనియన్

## బ్యాంకులో కొలువులు





తొలిఅడుగు డెస్క్ : ముంబయి ప్రధాన కేంద్రంగా పనిచేస్తున్న యూనియన్ బ్యాంక్.. దేశ వ్యాప్తంగా ఉన్న బ్రాంచుల్లో స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద

2





సోనియా, రాహుల్‌కు


## కోర్టు నోటీసులు

తొలిఅడుగు, న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు ఈ నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు రిప్లై ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ

2

కరడుకట్టిన

## ఉగ్రవాదులు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్మూ కశ్మీర్‌లో పహల్గాం ఉగ్ర దాడి కారణంగా 26 మంది మరణించడంతో ఉగ్రవాదుల ఏరివేతకు భారత్ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఆ క్రమంలో ఉగ్రవాదుల కోసం సైనిక, భద్రతా దళాలు తమ

2

మళ్లీ సీడబ్ల్యూసీకి

## పాలమూరు' డీపీఆర్



అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశం

తొలిఅడుగు, హైదరాబాద్ : పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను కేంద్ర జలవనరుల సంఘం(సీడబ్ల్యూసీ)కు మళ్లీ పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మైనర్ ఇరిగేషన్‌లో మిగిలిన 45 టీఎంసీలు, బచావత్ ట్రైబ్యునల్ వెసులుబాటులో దక్కిన 45 టీఎంసీలు కలిపి 90 టీఎంసీలతో డీపీఆర్‌ను ఈనెల 6 లేదా 7వ తేదీన దాఖలు చేయాలని భావిస్తోంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్

2

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావుకు ఎదురుదెబ్బ



తొలిఅడుగు, హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ముందస్తు బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. పరారీలో ఉన్న వ్యక్తిని అరెస్టు చేయవద్దని ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేసింది. తనను అక్రమంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరికించారని, అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ ఉత్తర్వులు జారీ చేయాలంటూ ప్రభాకర్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# స్వర్ణాంధ్ర సాధనకు అమరావతి 'శక్తి'!

- అమరావతికి, ఆంధ్రప్రదేశ్‌కు సంపూర్ణ సహకారం: మోదీ
- ఏపీని అధునాతన ప్రదేశ్‌గా మార్చేస్తుంది
- అమరావతి పూర్తయ్యాక ఏపీ జీడీపీకి రెక్కలు
- అంతరిక్షంతోపాటు రక్షణలోనూ ఏపీ పతాక
- 'అమరావతి పునఃప్రారంభ' సభలో ప్రధాని





తొలిఅడుగు, అమరావతి : నా అనుభవంతో చెబుతున్నా! ఫ్యూచర్ టెక్నాలజీతోపాటు.. భారీ ప్రాజెక్టులను త్వరగా, అత్యుత్తమంగా పూర్తిచేయడం చంద్రబాబుకే సాధ్యం. రాష్ట్రంలోని ప్రతి యువకుడూ తన కలలు నెరవేర్చుకునే నగరంలా అమరావతి రూపుదిద్దుకుంటుంది. ఐటీ, ఏఐ, గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఇండస్ట్రీ, విద్యా, వైద్యం.. ఇలా కీలక రంగాల్లో లీడింగ్ సిటీ అవుతుంది. ఈ రంగాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, రికార్డు స్థాయిలో పనులు పూర్తయ్యేందుకు కేంద్రం పూర్తి మద్దతు ఇస్తుంది. టెక్నాలజీలో చాలా ముందున్నానని చంద్రబాబు నన్ను ప్రశంసించారు. కానీ, ఓ రహస్యం చెబుతా. నేను గుజరాత్ సీఎం అయిన కొత్తలో.. అప్పటికే చంద్రబాబు హైదరాబాద్‌లో కూర్చుని చేస్తున్న పనులన్నీ నిశితంగా పరిశీలించే వాడిని. మా అధికారులతోనూ అధ్యయనం చేయించా. టెక్నాలజీ విషయంలో చంద్రబాబు నుంచి చాలా నేర్చుకున్నా. అప్పుడు నేర్చుకున్నవే ఇప్పుడు అమలు చేస్తున్నా. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు సరైన దారిలో



2

అనర్హులని తేలితే నిర్మాణం

## మధ్యలో ఉన్నా ఇంటి కేటాయింపును రద్దు చేస్తాం

తొలిఅడుగు, హైదరాబాద్ : ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన నిరుపేదలను గుర్తించడంలో జాప్యం చేయవద్దని, ఒకవేళ అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నప్పటికీ కేటాయింపును రద్దు చేస్తామని స్పష్టం చేశారు. నేడు సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి మంత్రి పొంగులేటి.. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి, నీట్ పరీక్ష

2



# భారత్‌కు అమెరికా భారీగా సైనిక సహాయం

మొదటిపేజీ తరువాయి

డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ఆమోదించింది. పెంటగాన్ కింద పనిచేస్తున్న డిఫెన్స్ సెక్యూరిటీ కోఆపరేషన్ ఏజెన్సీ సైనిక సరఫరాకు అవసరమైన సర్టిఫికేట్ ఇచ్చిందని, ఈ విషయాన్ని కాంగ్రెస్‌కు తెలియజేసిందని అమెరికా విడుదల చేసిన ఒక ప్రకటన తెలిపింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఈ సమయంలో ఆయుధాల సరఫరాకు అమెరికా ఆమోదం లభించింది. నియంత్రణ రేఖ వద్ద రెండు వైపుల నుండి నిరంతర కాల్పులు జరుగుతున్నట్లు కథనాలు వెలువడుతున్నాయి. ఇంతలో, పాకిస్తాన్ ఎల్‌ఓసి దగ్గర పెద్ద ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. ఈ సమయంలో అమెరికా నుండి సైనిక హార్డ్‌వేర్ సరఫరాకు అనుమతి పొందడం హాట్‌టాపిక్‌గా మారింది. ఇండో-పసిఫిక్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ ఫ్రేమ్‌వర్క్ కింద భారతదేశం-అమెరికా సహకారంతో 'ఫారిన్ మిలిటరీ సేల్స్' మార్గం ద్వారా సరఫరాలను ప్రతిపాదించారు. 'ఇండో-పసిఫిక్ మారిటైమ్ డొమైన్ అవేర్‌నెస్ సంబంధిత పరికరాలను భారతదేశానికి 131 మిలియన్ డాలర్ల అంచనా వ్యయంతో విదేశీ సైనిక అమ్మకానికి ఆమోదించాలని విదేశాంగ శాఖ నిర్ణయం తీసుకుంది' అని అమెరికా రీడౌట్ తెలిపింది. సి-విజన్ డాక్యుమెంటేషన్, లాజిస్టిక్స్ ఇతర సంబంధిత అంశాలతో పాటు, "సి-విజన్ సాఫ్ట్‌వేర్," "రిమోట్ సాఫ్ట్‌వేర్" కొనుగోలుకు భారతదేశం యాక్సెస్ కోరిందని ప్రకటనలో పేర్కొంది.

# డిగ్రీ అర్హతతో యూనియన్ బ్యాంకులో కొలువులు

మొదటిపేజీ తరువాయి

మొత్తం 500 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో అసిస్టెంట్ మేనేజర్ (క్రెడిట్) పోస్టులు 250, అసిస్టెంట్ మేనేజర్ (ఐటీ) 250 వరకు ఉన్నాయి. మే 20వ తేదీ వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. పోస్టును బట్టి సంబంధిత విభాగంలో బీటెక్ లేదా బీఈ, సీఏ, సీఎస్, ఐసీడబ్ల్యూఏ, ఎంఎస్సీ, ఎంఈ లేదా ఎంటెక్, ఎంబీఏ లేదా పీజీడీఎం, ఎంసీఏ, పీజీడీబీఎంలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే ఏడాది పాటు పని అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి ఏప్రిల్ 1, 2025వ తేదీ నాటికి 30 ఏళ్లకు మించకుండా ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో మే 20, 2025వ తేదీ రాత్రి 11.59 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.48,480 నుంచి రూ.85,920 వరకు జీతంగా చెల్లిస్తారు.

**– రాత పరీక్ష ఎలా ఉంటుందంటే..**

రాత పరీక్ష మత్తం 150 ప్రశ్నలకు 225 మార్కులకు ఉంటుంది. పార్ట్ 1లో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ 25 ప్రశ్నలకు 25 మార్కులు, రీజనింగ్‌లో 25 మార్కులకు 25 ప్రశ్నలు, ఇంగ్లిష్ ల్యాంగ్వేజ్‌కు 25 మార్కులకు 25 ప్రశ్నలు.. ఇలా 75 మార్కులకు ఉంటుంది. ఇక పార్ట్ 2లో 150 మార్కులకు సంబంధిత పోస్టుకు చెందిన ప్రొఫెషనల్ నాలెడ్జ్‌లో పరీక్ష ఉంటుంది. మొత్తం 150 నిమిషాల పాటు పరీక్ష ఉంటుంది. గ్రూప్ డిస్కషన్‌కు 50 మార్కులకు ఉంటుంది. ఇందులో కనీసం 25 మార్కులు తెచ్చుకోవల్సి ఉంటుంది.

# సోనియా, రాహుల్‌కు కోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే.

# కరడుకట్టిన ఉగ్రవాదులు

మొదటిపేజీ తరువాయి

గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. అలాంటి వేళ.. కాశ్మీర్ లక్ష్యంగా చెలరేగుతోన్న ఉగ్రవాద సంస్థలతోపాటు అందులో కీలకంగా వ్యవహరిస్తున్న వారి పేర్లతో కూడిన జాబితాను నిఘా వర్గాలు శుక్రవారం విడుదల చేశాయి. లష్కరే తోయిబాతోపాటు జైషే మహమ్మద్ సంస్థలు కాశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నాయని తెలిపింది. అంతేకాకుండా ఆ రాష్ట్రంలో అశాంతి, అలజడులను ఇవి ప్రేరేపిస్తున్నాయని పేర్కొన్నాయి. కాశ్మీర్ వ్యాలీతోపాటు నియంత్రణ రేఖ అవతల సైతం ఇవి అశాంతిని కలగ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని తెలుస్తోంది.

# స్వర్ణాంధ్ర సాధనకు అమరావతి 'శక్తి'!

మొదటిపేజీ తరువాయి



వెళుతోంది. సరైన వేగం అందుకుంది. రాష్ట్రాభివృద్ధి ప్రస్థానంలో మీతో భుజం కలిపి నడుస్తాను" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చారు. అమరావతి పనుల పునరుద్ధరణతోపాటు రాష్ట్రంలోని పలు రైల్వే, రహదారులు, రక్షణ ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. ఇప్పటికే పూర్తయిన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా అమరావతిలోని వెలగపూడి సచివాలయ సమీపంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. అమరావతి, పోలవరం పూర్తికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అమరావతిని ఒక 'శక్తి'గా అభివర్ణించారు. "అమరావతి... స్వర్ణాంధ్ర విజన్‌కు శక్తినిస్తుంది. స్వర్ణాంధ్ర.. వికసిత్ భారత్ లక్ష్యాన్ని బలపరుస్తుంది. అమరావతి కేవలం ఒక నగరం కాదు... అమరావతి ఒక శక్తి. ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక ప్రదేశ్‌గా, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి" అని ఉద్ఘాటించారు. చంద్రబాబు మూడేళ్లలో అమరావతిని నిర్మిస్తామని లక్ష్యంగా పెట్టుకున్నారని... ఆ తర్వాత రాష్ట్ర జీడీపీని అమరావతి నగరం ఎక్కడికి తీసుకెళు తుందో తాను ఊహించగలనని ప్రధాని అన్నారు. ప్రభుత్వం ఏపీ అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అమరావతి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి భుజం కలిని నడుస్తానని భరోసా ఇచ్చారు.

అమరావతి పుణ్యభూమిపై నిలబడిన ఈ క్షణం నాకు భవిష్యత్ నగరం కనిపిస్తోంది. ఒక కల నెరవేరుతున్న క్షణాలు కనిపిస్తున్నాయి. ఒక కొత్త అమరావతి, ఒక కొత్త ఆంధ్రప్రదేశ్ కనిపిస్తున్నాయి. ఒకవైపు బౌద్ధవారసత్వ శాంతి... మరోవైపు వికసిత్ భారత్‌ను నిర్మించుకునే శక్తి అమరావతిలో ఉన్నాయి. ఇప్పుడు దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరిగాయి. ఇవి కేవలం కాంక్రీట్ నిర్మాణాలు కావు. ఏపీ ప్రజల ఆకాంక్షలు, వికసిత్ భారత్ ఆశలకు బలమైన పునాదులు. భగవాన్ వీర భద్రస్వామి, అమర లింగేశ్వరుడు, తిరుపతి బాలాజీ పాదాలకు ప్రణమిల్లుతూ... ఏపీ ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నా. 2015లో ప్రజా రాజధాని అమరావతికి శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం అమరావతికి మద్దతు ఇచ్చింది. నాడు ఎన్టీఆర్ వికసిత ఆంధ్రప్రదేశ్ గురించి కలగన్నారు. ఇప్పుడు దానిని సాకారం చేయాలి. ఆంధ్రప్రదేశ్‌ను, అమరావతిని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌లా మార్చాలి. చంద్రబాబు గారు, బ్రదర్ పవన్ కల్యాణ్ ఇది మనం చేయాలి. ఇది మనమే చేయాలి!

గత పదేళ్లలో భారత దేశంలో భౌతిక, సాంకేతిక, సామాజిక మౌలిక సదుపాయాలు ఎంతగానో పెరిగాయి. దాని ఫలాలు ఆంధ్రప్రదేశ్‌కూ లభిస్తున్నాయి. నేడు రాష్ట్రానికి వేల కోట్ల విలువైన రైల్వే, రహదారి ప్రాజెక్టులు లభించాయి. జిల్లాల మధ్య, పొరుగు రాష్ట్రాల మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది. రైతులు తమ ఉత్పత్తులను పెద్ద మార్కెట్లకు తరలించవచ్చు. ఉద్యోగులకు, కార్మికులకు రవాణా మెరుగుపడుతుంది. పర్యాటకం మెరుగవుతుంది. ఉదాహరణకు... రేణిగుంట - నాయుడుపేట హైవే పూర్తి కావడంవల్ల తిరుపతికి ప్రయాణం సులువు అవుతుంది. బాలాజీ దర్శనం వేగంగా జరుగుతుంది. మౌలిక సదుపాయాల కల్పన పనులతో సిమెంటు, స్టీల్, రవాణా వంటి ఇతర రంగాలూ ఊపందుకుంటాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇప్పుడు చేపట్టిన ప్రాజెక్టుల వల్ల ఆంధ్రప్రదేశ్‌లో వేలాదిమంది యువతకు ఉపాధి లభిస్తుంది.

**– పది రెట్లు పెరిగిన 'రైల్వే నిధులు'**

ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వే ప్రాజెక్టులకు కేంద్రం రికార్డుస్థాయిలో నిధులు కేటాయించాం. 2009-14లో తెలంగాణతో కలిసి ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వే ప్రాజెక్టులకు కేవలం రూ.900 కోట్లు ఇచ్చారు. ఇప్పుడు... నవ్యాంధ్రకు మాత్రమే రైల్వే బడ్జెట్ 9వేల కోట్లు దాటింది. అంటే... పది రెట్లు ఎక్కువ. కేంద్రం ఇచ్చిన నిధులతో ఏపీలో రైల్వే వందశాతం విద్యుదీకరణ జరిగిపోయింది. రాష్ట్రానికి 8 వందేభారత్ రైళ్లు వచ్చాయి. 'అమృత్ భారత్' రైలు కూడా వస్తుంది. రాష్ట్రంలో 750కి పైగా ఆర్వోబీలు, అండర్ పాస్‌లు నిర్మించాం. 70కిపైగా రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తున్నాం.

# మళ్లీ సీడబ్ల్యూసీకి 'పాలమూరు' డీపీఆర్

మొదటిపేజీ తరువాయి

రెడ్డి జలసౌధలో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులపై ఆరా తీశారు. ఇందుకు స్పందించిన అధికారులు మైనర్ ఇరిగేషన్‌లో 45 టీఎంసీలు ఏ విధంగా మిగిలాయనే దానిపై లెక్కలు సక్రమంగా లేవని, పోలవరం ప్రాజెక్టు వల్ల దక్కిన 45 టీఎంసీలపై ఉమ్మడి ఏపీకే అధికారాలు ఉన్నాయని, ట్రైబ్యునల్ తేల్చేదాకా ఈ నీటిపై ఏ రాష్ట్రానికి అధికారాలు రావని సీడబ్ల్యూసీ డీపీఆర్‌ను వెనక్కి పంపిందని తెలిపారు. సీడబ్ల్యూసీ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని మైనర్ ఇరిగేషన్‌లో 45 టీఎంసీల నీటిపొదుపుపై శాస్త్రీయంగా లెక్కలు తీశామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును ఏపీ అవసరాల కోసం కడుతున్నందున.. సాగర్ ఎగువన తెలంగాణ మాత్రమే ఉందని, ఈ లెక్కన 45 టీఎంసీలపై పూర్తి అధికారం తెలంగాణకే ఉందని అధికారులు వెల్లడించారు. దాంతో 90 టీఎంసీలతో డీపీఆర్‌ను దాఖలు చేసి,



అనుమతులు సాధించాలని మంత్రి ఆదేశించారు.

# అనర్హులని తేలితే నిర్మాణం మధ్యలో ఉన్నా ఇంటి కేటాయింపును రద్దు చేస్తాం

మొదటిపేజీ తరువాయి

నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ గృహాల కేటాయింపు అత్యంత పారదర్శకంగా జరగాలని, జాబితా 1, 2, 3లతో సంబంధం లేకుండా అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి గృహాలను కేటాయించాలని దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని, ఒకవేళ ఎవరైనా అనర్హులని తేలితే, నిర్మాణం మధ్యలో ఉన్నప్పటికీ వారి ఇంటి కేటాయింపును రద్దు చేస్తామని మంత్రి హెచ్చరించారు.

ఎంపిక చేసిన లబ్ధిదారుల తుది జాబితాకు సంబంధిత జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రుల ఆమోదం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. నిర్మించే ఇళ్ల విస్తీర్ణం 600 చదరపు అడుగులు మించకూడదని, ప్రతి నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాల్లో 500 ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే, భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలోని 28 మండలాల్లో భూభారతి సదస్సులు నిర్వహించనున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఈ సదస్సుల ద్వారా ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈ నెల 4న జరగనున్న జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్) నిర్వహణకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది రాష్ట్రం నుంచి మొత్తం 72,572 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని, ఇందుకోసం 24 జిల్లాల్లో 190 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ముఖ్యంగా తాగునీటి వసతితో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మెడికల్ కిట్‌లను అందుబాటులో ఉంచాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. పరీక్షల నిర్వహణ సజావుగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

# పహల్గామ్ ఉగ్రదాడి మృతుడు మధుసూదన్ కుటుంబానికి మంచు విష్ణు ఆసరా

**తొలిఅడుగు, డెస్క్ :** టాలీవుడ్ నటుడు మంచు విష్ణు మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన నెల్లూరు జిల్లా కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావు కుటుంబ సభ్యులను ఆయన నిన్న పరామర్శించారు. మధుసూధన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంచు విష్ణు.. మధుసూధన్ భార్య కామాక్షి, వారి ఇద్దరు పిల్లలను ఓదార్చారు. ఈ విషాదం తనను ఎంతగానో కలిచివేసిందని పేర్కొన్న విష్ణు.. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మధుసూధన్ పిల్లల బాధ్యతను తాను స్వీకరిస్తానని ప్రకటించారు. మధుసూధన్ ఇక లేరనే నిజాన్ని ఒప్పుకోవడం కష్టంగా ఉన్నా వారి పిల్లల భవిష్యత్తు కోసం తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వారిని దత్తత తీసుకుని, వారి విద్యాభ్యాసం మొదలుకొని ఇతర అవసరాల విషయంలో బాధ్యత వహిస్తానని విష్ణు హామీ ఇచ్చారు. కాగా, మధుసూధన్ గత 12 ఏళ్లుగా బెంగళూరులో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పని చేస్తుండగా, అతని



తల్లిదండ్రులు తిరుపాలు, పద్మావతి దంపతులు కావలిలో అరటి పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు.

# వడ్డీ చెర్ల గ్రామంలో 1/05/2025/రోజున అబ్బాస్ టైక్వాండో అండ్ బాక్సింగ్ అకాడమీ సమ్మర్ క్యాంప్

తొలిఅడుగు, జనగామ, మే 02 : డి వో ఎస్ ఓ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. వడ్డీ చర్ల గ్రామంలో చిన్నపిల్లలకి టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేర్పించడానికి ఈ ఎడాది రాష్ట్ర ప్రభుత్వం క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణకు ఏర్పాటు చేసింది. జిల్లా యువ జన సర్వీసు లు క్రీడల శాఖ ఆధ్వర్యంలో మే ఒకటో తేదీ నుండి జూన్ 6 వరకు ఆయా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ ఇవ్వ ఉన్నది. వడ్డీ చెర్ల గ్రామం టైక్వాండో మాస్టర్ గా ఎండి అబ్బాస్ నియమించింది.

మాస్టర్ ఎండి అబ్బాస్ మాట్లాడుతూ. వేసవి క్రీడా శిక్షణను ఆసక్తి ఉన్న క్రీడాకారులు వాళ్ల యొక్క పేరుని రిజిస్ట్రేషన్ చేసుకోగలరు అని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా మాజీ ఉప సర్పంచ్ చిటకుల వెంకటేశ్వర్లు .మాట్లాడుతూ అమ్మాయిలు అబ్బాయిలు టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంటారు. యువత డ్రగ్స్ కి మరియు తాగుడికి బానిస అవుతున్నారు కాకుండా చిన్నప్పటినుండే తల్లిదండ్రులు స్పోర్ట్స్ మీద అవగాహన కలిగించాలి అప్పుడు యువత చెడు మార్గాన్ని వెతుక్కోరు మంచి మార్గంలో ఉండి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తారు అలానే ఊరికి మంచి పేరుని తీసుకొస్తారు అని తెలియజేశారు పాల్గొన్నారు అతిథులు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ గిరి, సయ్యద్ అఫ్జల్,





దయ్యాల గణేష్ చిటకుల అశోక్, సయ్యద్ అన్వర్, జనగల ఎల్లయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ రోజు క్రికెట్ టోర్నమెంట్





తొలిఅడుగు, జనగామ, మే 02 : ఈరోజు ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండవ రోజు క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి కుమార్ పాల్గొని ప్రారంభించడం జరిగింది వారు పాల్గొని ఎర్త్ ఫౌండేషన్ యొక్క సేవలను కొనియాడారు అదేవిధంగా క్రీడలతో యువకులు ముందుకు సాగాలని డ్రగ్స్ మరియు బెట్టింగ్ లో పాల్గొనకూడదని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు నల్ల రాహుల్ సామాజికవేత్త కరుణాకర్ నరేష్ ప్రవీణ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లుట్ల గ్రామంలో స్థానిక చర్చి జె ఏం బి సి ప్రాంగణంలో ఉచిత టైక్వాండో శిక్షణను ప్రారంభించడం జరిగిందని

తొలిఅడుగు, జనగామ, మే 02 : ఈరోజు నెల్లుట్ల గ్రామంలో స్థానిక చర్చి జె ఏం బి సి ప్రాంగణంలో ఉచిత టైక్వాండో శిక్షణను ప్రారంభించడం జరిగిందని ఈ యొక్క ఉచిత శిక్షణను గ్రామంలోని పిల్లలు వినియోగించుకొని శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా తయారు కావాలని పలువురు ఆకాంక్షించారు వీరికి మాస్టర్ గా జనగామ జిల్లా కేంద్రానికి చెందిన వరల్డ్ రికార్డు హోల్డర్ మాస్టర్ ఎం డి అబ్బాస్ పిల్లలకి శిక్షణ ఇస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ పాస్టర్ జి ఇమ్మానియేల్ , మరియు నెల్లుట్ల గ్రామ శాఖ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కొండ్ర ప్రవీణ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈరోజు శిక్షణ ప్రారంభించుకున్న పలువురు విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా మాస్టర్ అబ్బాస్ మాట్లాడుతూ అవకాశం ఇచ్చినందుకు నెల్లుట్ల చర్చి సంఘ కాపరి కి మరియు సంఘ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.







# ఇక 15 సెకన్లలోనే యూపీఐ చెల్లింపులు

తొలిఅడుగు, : డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా జరిపే యూపీఐ చెల్లింపుల ప్రక్రియ మరింత త్వరితం కానుంది. ప్రస్తుతం ఒక్కో యూపీఐ చెల్లింపు లావాదేవీ పూర్తయ్యేందుకు 30 సెకన్లు పడుతోంది. వచ్చే నెల 16 నుంచి ఇది 15 సెకన్లకు తగ్గనుంది. దీనికి సంబంధించి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) గురువారం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇందుకనుగుణంగా తమ వ్యవస్థలను సిద్ధం (అప్‌డేట్) చేసుకోవాలని బ్యాంకులు, పేటీఎం, ఫోన్‌పే, గూగుల్‌పే వంటి థర్డ్ పార్టీ యాప్స్‌ను ఎన్‌పీసీఐ ఆదేశించింది. మరోవైపు చెల్లింపులు, బదిలీలు, బ్యాలెన్స్ చెక్, పిన్ మార్పు వంటి ఏపీఐ రెస్పాన్స్ టైమ్‌ను బ్యాంకులు, పేమెంట్ యాప్స్ ఇక నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలి. లేకపోతే చర్యలు తప్పవని ఎన్‌పీసీఐ హెచ్చరించింది. ఏటీఎం చార్జీల పెంపుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆదేశాలు గురువారం నుంచి అమలులోకి వచ్చాయి. దీని ప్రకారం ఒక నెలలో ఉచితంగా విత్‌డ్రా చేసుకునేందుకు ఇచ్చిన పరిమితి దాటితే చేసే ఒక్కో లావాదేవీపై బ్యాంకులు రూ.23 చార్జీ చేయనున్నాయి. గతంలో ఈ చార్జీ రూ.21 ఉండేది. ఒక్కో లావాదేవీపై రూ.2 పెంచుకునేందుకు బ్యాంకులను అనుమతిస్తూ మార్చి 28న ఆర్‌బీఐ సర్క్యులర్ జారీ చేసింది. కస్టమర్ల ఖాతా ఉన్న బ్యాంక్ ఏటీఎంలలో ఉచిత లావాదేవీల (ఆర్థిక, ఆర్థికేతర) పరిమితి మెట్రో నగరాల్లో అయితే నెలకి మూడు కాగా నాన్ మెట్రో నగరాల్లో అయితే ఐదుగా ఉంది.

# విద్యుత్ స్తంభం నుంచి కిందపడిన బీఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



తొలిఅడుగు, జనగామ, మే 02 : జనగామ నియోజకవర్గం అడవికేశవపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త భాదవత్ మోహన్ విద్యుత్ స్తంభం మీద పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. గాయాలైన వెంటనే అతన్ని ఘటకేసర్‌లోని నీలిమ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం నేరుగా ఆసుపత్రికి చేరుకుని మోహన్‌ను పరామర్శించారు. వైద్యుల నుంచి మోహన్ ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోహన్ పూర్తిగా కోలుకునే వరకు అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కులగణన చేపట్టడానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

తొలిఅడుగు ప్రతినిధి: జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి సంపత్ రావు, కొలకాని రాజు, జీడి మల్లేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కులగణన అంటే జనాభా లెక్కల సమయంలో ప్రజల కులాల వారిగా సమాచారాన్ని సేకరించడం అని, దేశంలోని వివిధ కులాల సమూహాల పంపిణీ, సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని ప్రభుత్వ పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుందని, నేటికీ మన దేశంలో అక్కడక్కడా కుల వివక్ష ఉందని దానిని రూపుమాపేందుకు ఈ కులగణన ప్రజల్లో అవగాహన కల్పించి దోహదపడుతుంది అని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన సరిగా లేదని, తప్పుల తడక ఉందని ఎద్దేవా చేశారు ఈకార్యక్రమంలో మోతె స్వామి, ఇటుకాల స్వరూప, కేశ స్వరూప, గంగాభవాని, కైలాసకొటి గణేష్, యగ్గని చందు, రాజేష్ ఠాకూర్, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, ముకుందా సుధాకర్, అప్పాల రవిందర్, కురిమిల్ల అశోక్, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





# సంపాదకీయం

ముసాయిదా తీర్మానం నీరుగారినట్టేనా!

పహల్గాం ఉగ్రఘాతుకాన్ని తీవ్రంగా ఖండిస్తూ ప్రపంచ దేశాలకు కనువిప్పు కలిగేలా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం పాఠం ఉంటుందని భారత్ ఆశించింది. కానీ తీర్మానం ఎవరికీ ఏమాత్రం నొప్పి కలగని రీతిలో మొక్కుబడి తంతుగా ముగిసింది. "అంతర్జాతీయ శాంతిభద్రతలకు తీవ్రమైన ప్రమాదం కలిగించే బహు రూపాల్లో, వ్యక్తీకరణల్లో ఉగ్రవాదం నెలకొంది. ఉగ్రవాద మూకలను, వారిని పెంచి పోషిస్తున్న బాధ్యులను చట్టం ముందుకు తీసుకురావలసిన అవసరం ఉంది" అని తీర్మానం ప్రకటించింది. ఈ ప్రకటనలతో ఎలాంటి ఫలితం ఉండదన్న సంగతి అందరికీ తెలిసిందే. పహల్గాం దాడికి తామే బాధ్యులమని ది రెసిస్టెన్స్ ఫోర్స్ (టిఆర్ఎఫ్) మొదట్లో ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ టిఆర్ఎఫ్ పేరు తీర్మానంలో ఎక్కడా ప్రస్తావించలేదు. అలాగే టిఆర్ఎఫ్ వంటి ఉగ్రవాద పిల్ల సంస్థలకు మూలవేరుగా పేర్కొనే లష్కర్ ఇ తొయిబాను ఉగ్రవాద సంస్థగా భద్రతా మండలి ఎప్పుడో గుర్తించింది. పహల్గాం దాడి వెనుక లష్కర్ ఇ తొయిబా ప్రేరణ ఉందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ లష్కర్ ఇ తొయిబా పేరు కానీ, దీంతో సంబంధం ఉన్న గ్రూపుల విషయం కానీ తీర్మానంలో ఎక్కడా పేర్కొనక పోవడం విశేషం. ముస్లిమేతరులను టార్గెట్ చేసుకున్న ఉగ్రవాదుల గురించి కానీ, మతపరమైన ఉద్రిక్తతలను ప్రేరేపించే లక్షం పెట్టుకున్న విద్రోహ చర్య గురించి కానీ, తీర్మానంలో రేఖామాత్రమైనా ప్రస్తావించలేదు. ఉగ్రవాద నిర్మూలన ప్రయత్నంలో గతంలో మాదిరిగా భారత ప్రభుత్వంతో అన్ని దేశాలూ సహకరించాలన్న సూచన కూడా తీర్మానంలో చోటు చేసుకోలేదు. ఇదివరకటి తీర్మానాలతో పోలిస్తే ఇప్పటి తీర్మానం భాష ముసాయిదా పూర్తిగా నీరు కారిపోయినట్టు స్పష్టమవుతోంది. రాజీ పూర్వకంగా అందరికీ ఆమోదయోగ్యమైన భాషను ఉపయోగించినట్టు తెలుస్తోంది. దీని వెనుక పాకిస్థాన్, చైనా దేశాల ప్రభావం ఉన్నట్టు చెప్పవచ్చు. భద్రతా మండలికి శాశ్వతేతర సభ్య దేశంగా ఈ ఏడాదే పాకిస్థాన్ ఎన్నికైంది. పాకిస్థాన్‌కు సర్వకాల మిత్రదేశం చైనా. పాకిస్థాన్‌ను ఇరకాటంలో పెట్టే సంక్లిష్టమైన తీర్మానాలను తీసుకురాకుండా చూడడంలో చైనా హస్తం ఉంది. గతంలో కూడా అనేకసార్లు పాకిస్థాన్ పక్షాన చైనా నిలిచిన ఉదంతాలు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడిపై తమపై వచ్చిన ఆరోపణలపై ప్రపంచ దేశాల దృష్టిని మళ్లించేందుకు పాకిస్థాన్ ఎంతో ప్రయత్నిస్తోంది. దానికి చైనా, అమెరికా సాయం కోరుతోంది. ఈ సందర్భంలో పహల్గాం దాడిపై నిష్పాక్షిక దర్యాప్తును వేగవంతం చేయాలని పాకిస్థాన్ డిమాండ్ చేస్తోంది. దానికి చైనా వంత పాడుతోంది. అమెరికా, రష్యా, బ్రిటన్ దేశాలైనా సరే పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా ఏ తీర్మానం తీసుకువచ్చినా ఆమోదం లోకి తీసుకురావద్దని ప్రస్తుత భద్రతా మండలి అధ్యక్షుడు , ఫ్రాన్స్ దౌత్యవేత్తకు పరోక్షంగా చైనా సంకేతాలందిస్తోంది.

ఫలితంగా భద్రతా మండలి తీర్మానం పసలేక మెత్తగా వెలువడింది. తీర్మానంలో టిఆర్ఎఫ్ పేరు లేకుండా చేయడంలో అమెరికాతో కలిసి చైనా లాబీ చేయడంలో కృతకృత్యురాలైంది. ఎలాంటి సాక్షాధారాలు లేవని టీఆర్ఎఫ్‌ను తప్పించింది. దీంతో టీఆర్ఎఫ్ తన ఇదివరకటి ప్రకటనను ఉపసంహరించుకుంది. టీఆర్ఎఫ్ పేరును తొలగించి భద్రతా మండలి తుది తీర్మానం ఖరారు చేసిన తరువాత పాకిస్థాన్ విధానపరమైన వైఖరికి అనుకూలంగా తనకు తాను మలచుకుంది. పాకిస్థాన్ సార్వభౌమత్వాన్ని , భద్రతను చైనా సమర్ధిస్తుందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఝూ ప్రకటించడం ఈ సందర్భంగా గమనార్హం. పాకిస్థాన్‌లో వివిధ ప్రాజెక్టుల్లో కొన్ని వేల మంది చైనా జాతీయులు పనిచేస్తున్నారు. మిత్రదేశమైన పాకిస్థాన్‌ను ఉగ్రవాద విషయంలో తూర్పారపట్టితే పాక్‌తో వైరం కొని తెచ్చుకోవలసి వస్తుందని, పాక్ లోని చైనా జాతీయులకు రక్షణ లేకుండా పోతుందని చైనా ముందుచూపుతో వ్యవహరిస్తోంది. భద్రతా మండలి వ్యవహారం భారత్‌కు అసంతృప్తి కలిగిస్తోంది. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ అత్యంత కఠినమైన పదజాలంతో తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టాలన్న ఆలోచనలో భారత్ ఉంది. పాకిస్థాన్ స్థావరంగా ఉగ్రకార్యకలాపాలు సాగిస్తున్న జైష్ ఇ మొహమ్మద్ చీఫ్ మసూద్ అజహర్ నిర్వాకాన్ని పుల్వామా దాడి తరువాత భారత్ ప్రపంచానికి చాటి చెప్పింది. పహల్గాం దాడికి బాధ్యులైన టిఆర్ఎఫ్ వంటి ఉగ్రసంస్థలను ఐక్యరాజ్యసమితి వేదికగా ప్రపంచ దేశాలకు నిరూపించాలన్న పట్టుదలతో భారత్ ఉంది. 2008 లోముంబై, 2019 లో పఠాన్‌కోట్, 2019లో పుల్వామా ఉగ్రదాడులు జరిగిన నేపథ్యంలో అలాంటి ఉగ్రదాడులకు వీలు కల్పించకుండా ఉగ్రవాదాన్ని నిర్మూలిస్తామని పాకిస్థాన్ గతంలో అనేక సార్లు భారత్‌కు ద్వైపాక్షిక చర్చల్లో హామీలు ఇచ్చింది. కానీ ఏవీ నెరవేర్చలేకపోయింది. భారత్‌తో దౌత్యపరమైన సంబంధాలు కూడా సరిగ్గా సాగించడం లేదు. పాకిస్థాన్ ఆర్థిక మూలాలపై వేటు వేయాలన్నది భారత్ ప్రధాన లక్షం. ఉగ్రసంస్థలకు పాకిస్థాన్ నిధులు అందిస్తోందన్న కారణం చూపించి ఫైనాన్షియల్ టాస్క్ ఫోర్స్ ముందు పాక్‌ను నిలబెట్టాలని భారత్ సిద్ధమవుతోంది. 2012 నుంచి 2015,2018 నుంచి 2022 సమయాల్లో పాకిస్థాన్‌ను గ్రే లిస్టులో ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్సు ఉంచిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల్లో ప్రపంచ వేదిక సాక్షిగా ఉగ్రవాద నిర్మూలనకు బహుముఖ ప్రయత్నాలు చేయాలని భారత్ యోచిస్తోంది. ముంబై ఉగ్రదాడుల్లో కీలక పాత్ర వహించిన ఉగ్రవాది తహవూర్ రాణాను అమెరికా నుంచి బహిష్కరింప చేసి ఏ విధంగా భారత్ తన చట్టం ముందుకు తీసుకు రాగలిగిందో అదే విధంగా పహల్గాం ఉగ్రదాడి ముష్కరులను న్యాయస్థానం ముందు నిలబెట్టగలిగితేనే పహల్గాం దాడిలో అమరులైన వారికి ఆత్మశాంతి లభిస్తుంది.


# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



తొలిఅడుగు ప్రతినిధి : హుజురాబాద్ నియోజకవర్గం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం మడీపల్లి గ్రామానికి చెందిన చెందిన, గిరబోయిన బిక్షపతి తండ్రి సమ్మయ్య అనే కౌలు రైతు అప్పుల బాధతో 17-5 - 2016, నాడు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. భూమిని కౌలు తీసుకొని పత్తి పంటల సాగు చేసినాడు. పంట దిగుబడి రాకపోవడం వలన 4 లక్షల వరకు అప్పులు అయినాయి. తెచ్చిన అప్పు తీర్చే మార్గం లేకఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది.

ఇతనికి ఇద్దరు పిల్లలు, కూతురు, కొడుకు ఉన్నారు. అట్టి కుటుంబాన్ని రైతు స్వరాజ్య వేదిక తరపున పరామర్శ చేసి వారి కుటుంబానికి రూరల్ డెవలప్మెంట్ సర్వీసు సొసైటీ వారికి తెలియజేయగా ఆ సంస్థ ద్వారా రూ.40,000/-లు ఆర్థిక సహాయంతో గొర్రెలు కొని ఇవ్వడం జరిగింది. రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి.కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య , ఇంజం చైతన్య గార్లు సమన్వయ కర్తలుగా వ్యవహరించగా ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న-సదానందం, డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి, అంబాల రాజు, మ్యాకమల్ల అశోక్, మంగ అశోక్ రామిడి సూర్య తేజరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం వల్లనే తగిన ఆదాయం రాక తెచ్చిన అప్పులు తీర్చే మార్గం లేక కలత చెందిన రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు, ప్రభుత్వ ప్రవేశపెట్టిన 194 జిఓల ద్వారా రైతు ఆత్మహత్య కుటుంబాలకు రూ.6,00,000/-లు, నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా రైతు ఆత్మహత్య కుటుంబాలను త్రిసభ్య కమిటీ ద్వారా గుర్తించి అర్హులైన కుటుంబాలకు, ఎక్స్ గ్రేషియ చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రైతు ఆత్మహత్య కుటుంబాలకు రైతు స్వరాజ్య వేదిక, ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ, కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దిగివస్తోన్న బంగారం ధర




తొలిఅడుగు నింగికంటిన బంగారం ధరలు క్రమంగా దిగివస్తోన్నాయి. అమెరికా, చైనా మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం సహా రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ముగియనుందనే అంచనాలు పసిడి తగ్గుదలకు దోహదం చేస్తోన్నాయి. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.2,160 తగ్గి రూ.95,880కి దిగివచ్చింది. గుడ్‌రిటర్న్ సమాచారం ప్రకారం.. 22 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.2,000 దిగివచ్చి రూ.87,900గా పలికింది. 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. ఇటీవల తులం బంగారం ధర రూ.1 లక్ష దాటిన విషయం తెలిసిందే. కిలో వెండిపై రూ.2,000 తగ్గి రూ.98,000గా నమోదయ్యింది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధర దిగివస్తోంది. ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద నమోదయ్యింది. ఆల్‌టైం గరిష్ట స్థాయి 3,500 డాలర్ల నుంచి నుంచి 7 శాతం మేర తగ్గి 3,232 వద్ద పలికింది. ప్రపంచ మార్కెట్‌లో గడిచిన ఏడాది కాలంలో బంగారం ధర దాదాపు 40 శాతం పెరిగింది. అంతర్జాతీయ పరిణామాలకు తోడు డాలర్ విలువ బలపడుతుండటం కూడా పసిడి ధర తగ్గడానికి కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ద్రవ్యోల్బణంపై ఆందోళనలు, ట్రంప్ టారిఫ్‌లు, ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు పెద్ద ఎత్తున కొనుగోళ్లు తదితర అంశాలు బంగారం ధరలకు ఆజ్యం పోశాయి. నింగికంటిన బంగారం ధరల వల్ల ఈ ఏడాది జనవరి మార్చి త్రైమాసికంలో భారత్‌లో పసిడి డిమాండ్ 15 శాతం తగ్గిందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) బుధవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. ఆ మూడు నెలల కాలంలో బంగారం అమ్మకాలు 118.1 టన్నులకు పడిపోయాయి. పెట్టుబడుల డిమాండ్ మాత్రం 7 శాతం పెరిగి 46.7 టన్నులుగా చోటు చేసుకుంది. ఇదే సమయంలో అభరణాల డిమాండ్ ఏకంగా 25 శాతం క్షీణించి 71.4 మెట్రిక్ టన్నులకు క్షీణించింది. 2009 తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి కావడం విశేషం.

# జిమ్‌లో ఈ సమస్యలను ఎదుర్కొంటుంటే గుండెపోటు వస్తోందని అర్థం..!



తొలిఅడుగు ఈ రోజుల్లో ఫిట్‌నెస్ పట్ల క్రేజ్ ప్రతి ఒక్కరిలోనూ వేగంగా పెరుగుతోంది. ప్రజలు ఉదయం, సాయంత్రం జిమ్‌కు వెళ్లి రకరకాల వ్యాయమాలు చేస్తున్నారు. వీరిలో యువకులు, వృద్ధులు, బాలురు, బాలికలు ఉన్నారు. కానీ మీకు తెలుసా? జిమ్ చేస్తున్నప్పుడు కొన్ని చిన్న సమస్యలు సంభవిస్తాయి. అవి గుండెపోటుకు సంకేతం కావచ్చు. వాటిని విస్మరిస్తే మీకు ఖర్చు మరింతగా పెరిగే అవకాశం ఉంటుంది. ఇటీవలి కాలంలో చాలా మంది పెద్ద సెలబ్రిటీలు కూడా జిమ్‌లో వ్యాయామం చేస్తున్నప్పుడు ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నారు. చాలామంది ఆకస్మిక గుండెపోటు కారణంగా కూడా మరణించారు. జిమ్‌లో ఏ సమస్య గుండెపోటును సూచిస్తుంది? జిమ్‌లో వ్యాయామం చేస్తున్నప్పుడు మీ ఛాతీలో కొంత ఒత్తిడి లేదా మంటగా అనిపిస్తే, దానిని విస్మరించవద్దు. ఇవి గుండెపోటుకు ముందస్తు సంకేతాలు కావచ్చు. సాధారణం కంటే ఎక్కువగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది: జిమ్‌లో వ్యాయామం చేస్తున్నప్పుడు కొంచెం ఊపిరి ఆడకపోవడం సర్వసాధారణం. కానీ తేలికపాటి వార్మప్ తర్వాత మీ శ్వాస చాలా వేగంగా మారితే ఇది కూడా ఒక హెచ్చరిక సంకేతం. ఇది మీ గుండె ఆరోగ్యానికి మంచిది కాదు. తలతిరగడం లేదా అకస్మాత్తుగా బలహీనత అనిపించడం: చాలా సార్లు వ్యాయామాలు చేసేటప్పుడు ఒకరు బలహీనత లేదా అలసటను అనుభవిస్తారు. దీనిని ప్రజలు సాధారణమని భావించి విస్మరిస్తారు. కానీ వాస్తవానికి ఇది గుండె సమస్య ప్రారంభ లక్షణం కావచ్చు. దీని కారణంగా గుండెపోటు కూడా సంభవించవచ్చు. ఛాతీ నుండి చేయి లేదా దవడకు నొప్పి: జిమ్‌లో వ్యాయామం చేస్తున్నప్పుడు నొప్పి ఛాతీకి మాత్రమే పరిమితం కాకుండా చేతులు, మెడ లేదా దవడకు వ్యాపిస్తే వెంటనే జిమ్‌ను వదిలి వైద్యుడిని సంప్రదించండి. ఎందుకంటే ఇవి గుండెపోటుకు సంకేతాలు కావచ్చు. అలాగే కొంచెం అజాగ్రత్త కూడా ప్రాణాంతకం కావచ్చు. ఎక్కువ పని చేయకుండానే చెమటలు పట్టడం: కొద్దిగా వ్యాయామం చేసిన తర్వాత కూడా మీరు అకస్మాత్తుగా చెమటతో తడిసిపోతే అది గుండె సమస్యలకు సంకేతం కావచ్చు. ఈ పరిస్థితిలో ఎవరూ నిర్లక్ష్యంగా ఉండకూడదు.

# అమ్మాయిలూ ఇది మీకోసమే..



తొలిఅడుగు చాలా మంది అమ్మాయిలకు పై పెదవి, గడ్డం మీద వెంట్రుకలు పెరిగే సమస్య ఉంటుంది. ఎందుకంటే వీరి శరీరంలో పురుష హార్మోన్ అయిన ఆండ్రోజెన్ అధిక స్థాయిలో ఉంటుంది. అందువల్లనే ఇలా జరుగుతుంది. అబ్బాయిలకు సహజంగానే మీసాలు, గడ్డం ఉంటాయి. వీరికి పుట్టుకతో వచ్చే లక్షణాలు ఇవి. కానీ కొందరు అమ్మాయిలకు కూడా ఇలా ముఖంపై అబ్బాయిల మాదిరి గడ్డం, మీసాలు వచ్చేస్తుంటాయి. దీంతో వారు నలుగురిలోకి వెళ్లేందుకు సిగ్గుపడుతుంటారు. అందుకే వీళ్ళు కూడా ప్రతి రోజూ అబ్బాయి మాదిరి గడ్డం షేవ్ చేసుకుంటూ ఉంటారు. అయితే, అందరు అమ్మాయిల మాదిరిగా ముఖాన్ని క్లీన్‌గా ఉంచుకోవడం సాధ్యం కాదు. వాళ్ళు ఎంత దాచడానికి ప్రయత్నించినా అది సాధ్యం కాదు. మరి ఈ సమస్యకు కారణం ఏమిటి? దీన్ని నివారించడానికి ఏమి చేయాలో? చాలా మంది అమ్మాయిలకు పై పెదవి, గడ్డం మీద వెంట్రుకలు పెరిగే సమస్య ఉంటుంది. ఎందుకంటే వీరి శరీరంలో పురుష హార్మోన్ అయిన ఆండ్రోజెన్ అధిక స్థాయిలో ఉంటుంది. అందువల్లనే ఇలా జరుగుతుంది. అయితే ఈ హార్మోన్లను తగ్గించడం వల్ల ఈ సమస్యను నివారించవచ్చని నిపుణులు అంటున్నారు. ఈ సమస్యను వదిలించుకోవడానికి మాత్రలు లేదా మందులను ఆశ్రయించే బదులు ఇంట్లోనే సింపుల్ చిట్కాలతో ఉపశమనం పొందొచ్చు. ముఖంపై వచ్చే వెంట్రుకలను శాశ్వతంగా తగ్గించడానికి.. ముందుగా ఒక చెంచా ధనియాలు తీసుకోవాలి. దానికి చిటికెడు దాల్చిన చెక్క పొడి లేదా లవంగాల పొడిని వేసి నీటిలో బాగా మరిగించాలి. అనంతరం ఈ నీటిని రోజుకు ఒకటి లేదా రెండుసార్లు తాగడం ప్రారంభించాలి. ఈ అలవాటును ఒక నెల పాటు రోజూ అనుసరించాలి. నెల తర్వాత తేడాను మీరే చూస్తారు. ఈ ఆరోగ్యకరమైన సహజ రెమెడీ ఒంట్లో ఆండ్రోజెన్ స్థాయిలు క్రమంగా తగ్గిపోయేలా చేస్తుంది. మీకు ఈ సమస్య ఉంటే మందులకు బదులు ఈ సులభమైన ఇంటి నివారణ చిట్కా ప్రయత్నించండి.

# చర్మసౌందర్యాన్ని రెట్టింపు చేసే చిట్కా..!



తొలిఅడుగు ఆయుర్వేద మూలికలతో తయారు చేసిన స్క్రబ్‌లను చర్మ కాంతిని పెంచడానికి బలేగా ఉపయోగపడతాయి. వీటిని భారతీయులు శతాబ్దాలుగా చర్మ సంరక్షణ కోసం సాంప్రదాయకంగా ఉపయోగిస్తున్నారు. పైగా ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. ఎందుకంటే అవి వివిధ మూలికలు, సుగంధ ద్రవ్యాలు, సహజ ఉత్పత్తుల మిశ్రమం నుంచి తయారవుతాయి కాబట్టి. అందానికి మెరుగులు దిద్దడానికి అమ్మాయిలు రకరకాల పాట్లు పడుతుంటారు. కొందరు బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరిగితే.. మరికొందరేమో ఇంట్లోనే రకరకాల సౌందర్య ఉత్పత్తులు వాడుతుంటారు. కానీ మార్కెట్లో దొరికే క్రీములు ఆశించిన ఫలితాలను ఇవ్వవు. అవి చర్మానికి కూడా మంచివి కావు. కానీ ఆయుర్వేద మూలికలతో తయారు చేసిన స్క్రబ్‌లను చర్మ కాంతిని పెంచడానికి బలేగా ఉపయోగపడతాయి. వీటిని భారతీయులు శతాబ్దాలుగా చర్మ సంరక్షణ కోసం సాంప్రదాయకంగా ఉపయోగిస్తున్నారు. పైగా ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. ఎందుకంటే అవి వివిధ మూలికలు, సుగంధ ద్రవ్యాలు, సహజ ఉత్పత్తుల మిశ్రమం నుంచి తయారవుతాయి కాబట్టి. కాబట్టి వీటిని ఎలా ఉపయోగించాలో? ప్రకాశవంతమైన చర్మాన్ని పొందాడానికి మార్కెట్లో దొరికే క్రీములు చర్మాన్ని దెబ్బతీస్తాయి. బదులుగా ఎలాంటి రసాయనాలను ఉపయోగించకుండా మెరిసే చర్మాన్ని పొందడానికి సున్ని పిండి ప్రయత్నించండి.. సున్ని పిండి ఒక ఎక్స్‌ఫోలియెంట్‌గా పనిచేస్తుంది. ఇది చర్మం పై పొరను శుభ్రపరుస్తుంది. ఇది చనిపోయిన చర్మ కణాలు, మలినాలను తొలగించి చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది.సున్ని పిండి మీ చర్మానికి మెరుపును ఇస్తుంది. దీనిలోని పసుపు, కుంకుమపువ్వు, శనగపిండి వంటి సహజ పదార్థాలు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తాయి.సున్ని పిండి చర్మ రంధ్రాల నుంచి మురికి, అదనపు నూనె, ఇతర కాలుష్య కారకాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది మొటిమలు, ఇతర చర్మ సమస్యలను నివారించడానికి కూడా సహాయపడుతుంది. సున్ని పిండిలోని పాలు, పెరుగు లేదా తేనె వంటి సహజ పదార్థాలు చర్మానికి లోతైన తేమను అందించడంలో సహాయపడతాయి. సున్ని పిండిలోని మూలికా పదార్థాలు చర్మాన్ని బిగుతుగా మార్చడానికి సహాయపడతాయి.


# ఎనర్జీ ఫుల్‌గా ఉండాలంటే రోజూ ఈ నీళ్లు తాగాల్సిందే

తొలిఅడుగు వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల శరీరం అలసటకు గురవుతుంది. అలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచేందుకు సహజమైన మార్గాల్లో బెల్లం నీళ్లు అద్భుత ఫలితాలు ఇస్తాయి. ఇది డీహైడ్రేషన్ నివారణ, జీర్ణక్రియ మెరుగుదల, చర్మ ఆరోగ్యం వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. వేసవిలో అధిక వేడి వల్ల శరీరం అలసటకు గురవుతుంది. శరీరం చల్లగా ఉండాలి అంటే కొన్ని సహజమైన మార్గాలు చాలా ఉపయోగపడతాయి. అలా ఉపయోగపడే వాటిల్లో ఒకటి బెల్లం నీళ్లు. ఈ నీళ్లు తాగడం వల్ల శరీరానికి చల్లదనం అంది ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెల్లం నీళ్లలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని ఇస్తాయి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు బెల్లం నీళ్లు తాగితే తేలికగా ఉంటుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది. తలనొప్పులు, అలసట తగ్గిపోతాయి. వేసవిలో బెల్లం నీళ్లు తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. దీనివల్ల చర్మం ఆరోగ్యంగా మారుతుంది. నిగారింపు పెరుగుతుంది. స్కిన్ గ్లో కనిపిస్తుంది. మొటిమలు, మచ్చలు తగ్గిపోతాయి. బెల్లంలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. బెల్లం నీళ్లు తాగడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలసట లేకుండా శక్తిగా ఉంటారు. మహిళలకు ఇది చాలా ఉపయోగపడుతుంది. వేసవిలో ఎక్కువ చెమట వల్ల శరీరంలోని నీరు పోయే అవకాశం ఉంటుంది. బెల్లం నీళ్లు తాగితే శరీరానికి మళ్లీ ఎలక్ట్రోలైట్స్ అందుతాయి. దీనివల్ల డీహైడ్రేషన్ రాదు. వేసవిలో ఇది ముఖ్యమైన లాభం. బెల్లం నీళ్లలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీర రక్షణ వ్యవస్థను బలంగా చేస్తాయి. వాతావరణ మార్పుల వల్ల వచ్చే జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్ వంటి ఇన్ఫెక్షన్లు దూరంగా ఉంటాయి. రోజూ తాగితే శరీరం తేలికగా ఉంటుంది. వేసవిలో చాలా మందికి హీట్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటుంది. బెల్లం నీళ్లు తాగడం వల్ల శరీరం చల్లగా ఉంటుంది. ఇది వడదెబ్బ నుంచి కాపాడుతుంది. తల తిరుగుడు, నీరసం లాంటి సమస్యలు రాకుండా చూస్తుంది.బెల్లం నీళ్లు లివర్‌ను శుభ్రంగా ఉంచుతాయి. బ్లడ్ ప్యూరిఫికేషన్ ప్రక్రియ సహజంగానే జరుగుతుంది. దీని వలన కాలేయ సంబంధిత సమస్యలు తక్కువవుతాయి. శరీరంలో ఉండే హానికర పదార్థాలు బయటకు పోతాయి. బెల్లం నీళ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. వేసవిలో తిన్న ఆహారం జీర్ణం కావడం కాస్త కష్టంగా ఉంటుంది. అప్పుడు బెల్లం నీళ్లు తాగితే కడుపు బాగా పని చేస్తుంది. ఉబ్బసం తగ్గుతుంది. గట్ ఆరోగ్యం మెరుగవుతుంది. వేసవిలో తేలికగా అలసిపోవడం సాధారణం. బెల్లం నీళ్లు తాగడం వల్ల శరీరానికి ఎనర్జీ లభిస్తుంది. బలహీనత, నీరసం ఉండదు. పని చేసే శక్తి పెరుగుతుంది. రోజూవారీ జీవితంలో శక్తివంతంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# షారుఖ్ సూపర్ ఐడియా

తొలిఅడుగు : జనాలు థియేటర్లకు రావడాన్ని తగ్గించడం వెనుక కారణం క్వాలిటీ కంటెంట్ లేకపోవడమే కావొచ్చు కానీ అంతకన్నా సీరియస్ గా చూడాల్సిన సమస్య మరొకటి ఉంది. అదే టికెట్ రేట్లు, స్నాక్స్ ధరలు. గత కొన్నేళ్లుగా థియేటర్ ఎక్స్ పీరియన్స్ చాలా ఖరీదుగా మారిపోయింది. ముఖ్యంగా మల్టీప్లెక్సులు వచ్చాక వీటి వ్యయం తట్టుకోలేక మధ్య తరగతి జనాలు ఓటిటి, పైరసీకి అలవాటు పడ్డారు. ఇది బాలీవుడ్ వ్యాపారాన్ని తీవ్రంగా పట్టి పీడిస్తోంది. అందుకే అప్పుడప్పుడు 99 రూపాయల టికెట్లు, వన్ ప్లస్ వన్ ఆఫర్లు ఇస్తూ ఉంటారు. అయినా సరే పరిస్థితి ఏమంత మెరుగ్గా లేదు. దీనికి షారుఖ్ ఖాన్ ఒక సూపర్ ఐడియా ఇచ్చాడు. తాజాగా జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ 2025లో అతిథిగా పాల్గొన్న షారుఖ్ ఖాన్ ఒక ప్రతిపాదన తెచ్చాడు. ప్రతి ఊరిలో చీప్ థియేటర్లు ఉండాలని, వాటిలో భాషతో సంబంధం లేకుండా భారతీయ చిత్రాలు ప్రదర్శించాలని, టికెట్ రేట్లు అందుబాటులో ఉండేలా చూసుకుంటే ఫుట్ ఫాల్స్ పెరుగుతాయని వివరించాడు. షారుఖ్ అన్నదాంట్లో లాజిక్ ఉంది. సగటున 200 నుంచి 500 రూపాయల మధ్యలో మల్టీప్లెక్స్ టికెట్ రేట్లు ఉంటున్నాయి. పుష్ప, ఆర్ఆర్ఆర్, కల్కి లాంటి ప్యాన్ ఇండియా మూవీస్ అయితే ఓకే కానీ మార్కెట్ తక్కువగా ఉండే కొందరు టయర్ 2 హీరోలకు సైతం ఈ పద్ధతినే ఫాలో అవుతున్నారు నిర్మాతలు. దీని వల్ల కామన్ మ్యాన్ దూరమైపోయాడు. ఒకవేళ షారుఖ్ అన్నట్టు వంద లోపే టికెట్లు అమ్మేలా సాధారణ వసతులు ఉన్న సింగల్ స్క్రీన్లు ఏర్పాటు చేస్తే హిట్టు ఫ్లాపుతో సంబంధం లేకుండా ఎక్కువ జనాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఐడియా అయితే చెప్పాడు.



# మావయ్యే నాకు స్ఫూర్తి






తొలిఅడుగు ఏ ముహూర్తంలో మొదలయ్యిందో కానీ మెగా ఫ్యాన్స్, అల్లు అభిమానుల మధ్య తరచు ఆన్ లైన్ గొడవలు జరగడం చూస్తూనే ఉన్నాం. డిజె ఈవెంట్లో చెప్పను బ్రదర్ తో మొదలైన ఈ రచ్చ పుష్ప 2ని టార్గెట్ చేసుకునే దాకా వచ్చింది. గత కొన్నేళ్లుగా ఉద్దేశపూర్వకంగానే బన్నీ ఎక్కడా చిరంజీవి ప్రస్తావన తేవడం లేదని, తనకు ఎవరి మద్దతు అవసరం లేదనే తరహాలో ప్రవర్తిస్తున్నాడని మెగా ఫ్యాన్స్ చేసే కామెంట్. అలాంటిదేమి లేదు, సందర్భం వచ్చినప్పుడు మావయ్య మీద ప్రేమను ఐకాన్ స్టార్ ప్రదర్శిస్తూనే ఉంటాడని ఇటువైపు నుంచి వచ్చే కౌంటర్. తాజాగా జరిగిన వేవ్స్ సమ్మిట్ 2025లో దీనికి చెక్ పెట్టే ప్రయత్నం చేశాడు బన్నీ. స్టేజి మీద ఉన్న యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా తనకు గొప్ప స్ఫూర్తి ఇచ్చిన వాళ్లలో మావయ్య మెగాస్టార్ చిరంజీవి ఒకరని, ఆయన ప్రభావం నామీద చాలా బలంగా పని చేసిందని చెప్పుకొచ్చాడు. ఈ మాటలు చెబుతున్నప్పుడు సభికుల నుంచి చప్పట్లు వినిపించడం విశేషం. ఇప్పుడీ వీడియో తెగ చక్కర్లు కొడుతోంది. పుష్ప 2కి సంబంధించి సంధ్య థియేటర్ దుర్ఘటన జరిగినప్పుడు బన్నీ స్వయంగా చిరంజీవి ఇంటికి వెళ్లి జరిగిందంతా వివరించి ఫోటో కూడా తీసుకొచ్చాడు. తర్వాత మళ్ళీ ఈ కలయిక జరగలేదు. ఇప్పుడు వేవ్స్ లో అల్లు అర్జున్ తానుగా చిరు గురించి గొప్పగా చెప్పడం గమనించాల్సిన విషయం. దీన్ని బట్టి అర్థం చేసుకోవాల్సింది ఏంటంటే హీరోలు బంధుత్వం ఉన్నా లేకపోయినా అందరూ ఒకటే. పైకి ఫ్యాన్స్ ఏదో విభేదాల పేరుతో ఆన్ లైన్ వార్స్ చేసుకుంటారు కానీ అలాంటివి స్టార్ల మధ్య ఉండవు. మెగా అల్లు కుటుంబాలు కలిసి ఎన్నో పండగలు చేసుకున్నాయి.

# మెగా ఫ్యామిలీలోకి కొత్త మెంబర్?

తొలిఅడుగు టాలీవుడ్లో ఒక సెలబ్రెటీ జంట తల్లిదండ్రులు కాబోతున్నారని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. చాలామంది ఆ జంట అక్కినేని నాగచైతన్య–శోభిత ధూళిపాళ్లనే అంటూ వారి ఫోటోలు పెట్టి శుభాకాంక్షలు చెప్పడం మొదలుపెట్టారు. పెళ్లయిన కొన్ని నెలలకే గుడ్ న్యూస్ చెప్పేశారే అంటూ ఆశ్చర్యపోతున్నారు. కానీ చైతూ–శోభిత తల్లిదండ్రులు కాబోతున్నారనే వార్త వాస్తవం కాదన్నది లేటెస్ట్ న్యూస్. ఈ శుభ వార్త మెగా ఫ్యామిలీకి సంబంధించినది అట. రెండేళ్ల కిందట పెళ్లి చేసుకున్న ఈ జంట.. ఇప్పుడు తమ కుటుంబంలోకి కొత్త మెంబర్ను ఆహ్వానించడానికి సిద్ధమైందట.లావణ్య ప్రెగ్నెంట్ అనే విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. త్వరలోనే అఫీషియల్ న్యూస్ బయటికి రావచ్చు. 2017లో వచ్చిన 'మిస్టర్' చిత్రంలో కలిసి పని చేసిన సమయంలో వరుణ్, లావణ్యల మధ్య స్నేహం మొదలై అది తర్వాత ప్రేమకు దారి తీసింది. ఈ జంట 'అంతరిక్షం' చిత్రంలోనూ కలిసి నటించింది. అప్పుడే ప్రేమ బలపడింది. 2023లో ఈ జంట పెళ్లి చేసుకుంది. పెళ్లి తర్వాత లావణ్య సినిమాలకు దాదాపు దూరమైనట్లే కనిపించింది. ఐతే మూడు నెలల కిందటే ఆమె ప్రధాన పాత్రలో 'సతీ లీలావతి' అనే సినిమా మొదలైంది. తమిళంలో ఆమె 'తనల్' అనే సినిమాను పూర్తి చేసేసింది. 'సతీ లీలావతి' సినిమా చేతిలో ఉండగానే.. లావణ్య ప్రెగ్నెంట్ అనే వార్త బయటికి వచ్చింది.





# 'శుభం'కు అగ్రసంస్థల చేయూత

తొలిఅడుగు సమంత నిర్మాతగా మారి శుభం అనే చిన్న సినిమా తీసింది. మే 9 రిలీజ్. అందరూ కొత్తోళ్లే. దర్శకుడు ప్రవీణ్ ఇంతకు ముందు నెట్ ఫ్లిక్స్ కోసం సినిమా బండి తీస్తే మంచి పేరు తీసుకొచ్చింది. శుభం ట్రైలర్ చూశాక జనం కాసింత నవ్వుకున్నారు కానీ ఖచ్చితంగా థియేటర్లకు వెళ్లాలనే రేంజ్ లో ఆసక్తి పెంచలేకపోయిన మాట వాస్తవం. ముందు సస్పెన్స్ గా పెడదామనుకున్న సమంత క్యామియోని ఇందులోనే రివీల్ చేశారు. కారణం బిజినెస్ యాంగిల్. ఎంత సామ్ ప్రొడ్యూసర్ అయినా కేవలం కొత్త మొహాల మీద బిజినెస్ జరగడం కష్టం. అందులోనూ హిట్ 3 వచ్చిన ఎనిమిది రోజులకు థియేటర్లకు రావడమంటే రిస్క్ ఉంటుంది. సరే బజ్ సంగతి ఎలా ఉన్నా శుభం కోసం అగ్ర డిస్ట్రిబ్యూషన్ సంస్థలు తలో చేయి వేస్తున్నాయి. నైజాం పంపిణి బాధ్యతను మైత్రి తీసుకోగా ఏసి సీడెడ్ కోసం సురేష్ బాబు ముందుకొచ్చారు. ఫలితంగా శుభంకు చెప్పుకోదగ్గ థియేటర్లు దక్కుతాయి. రిలీజ్ ఛార్ట్ లో మంచి స్క్రీన్లు కనిపిస్తాయి. దీని ద్వారా ప్రేక్షకుల్లో అటెన్షన్ తెచ్చే ప్రయత్నాలు పెంచుకోవచ్చు. ఒకరకంగా సామ్ కు ఇదంతా బలమైన సపోర్ట్ కానుంది. పాజిటివ్ టాక్ వస్తే వీటి మద్దతు మరింత బలమై రెండో వారంలో థియేటర్లు హోల్డ్ చేసుకోవడానికి ఉపయోపడుతుంది. తద్వారా బ్రేక్ ఈవెన్ దాటేసి లాభాలు అందుకోవడానికి ఛాన్స్ ఉంటుంది. కాకపోతే శుభంకి పోటీ పరంగా రిస్క్ లేకుండా అయితే ఉంది. శ్రీవిష్ణు సింగిల్ మీద బజ్ పెరుగుతోంది. ట్రైలర్ వచ్చాక యూత్ దృష్టి దాని వైపు వెళ్ళింది. జగదేకవీరుడు అతిలోకసుందరిని భారీ ఎత్తున 2డి, 3డి లో రీ రిలీజ్ చేస్తున్నారు. వైజయంతి సంస్థ కాబట్టి వీళ్ళ ప్లానింగ్ ఎలా ఉంటుందో వేరే చెప్పనక్కర్లేదు. సో శుభంకు సూపర్ హిట్ టాక్ వస్తేనే వీటిని తట్టుకుంటుంది.

# భారత్‌కు మరో నాలుగు స్వర్ణాలు



తొలిఅడుగుఆసియా అండర్-15, 17 బాక్సింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత యువ బాక్సర్లు సత్తా చాటారు. గురువారంతో ముగిసిన ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో మరో నాలుగు స్వర్ణ పతకాలు జమ అయ్యాయి. ఈ నాలుగు స్వర్ణ పతకాలు బాలికల విభాగంలోనే దక్కాయి. 46కిలోల విభాగంలో ఖుషీ చంద్ 3-2పాయింట్ల తేడాతో మంగోలియాకు చెందిన అల్టానుంజుల్‌ను చిత్తుచేసి బంగారు పతకం చేజిక్కించుకుంది. 50కిలోల విభాగంలో అహనా శర్మ, 54 కిలోల విభాగంలో జన్నత్ ఉజ్బెకిస్తాన్ బాక్సర్లను 5-0పాయింట్లతో చిత్తుచేశారు. ఇక 80కిలోలకు పైబడిన విభాగంలో అషికా జోర్డాన్‌కు చెందిన జనాను ఓడించి భారత్‌కు 15వ స్వర్ణ పతకాన్ని ఖాయం చేసింది. అలాగే అండర్-17 విభాగంలో 60కిలోల విభాగంలో సిమ్రన్‌జీత్ కౌర్, 63కిలోల విభాగంలో హర్షిక ఫైనల్లో ఓడి రజత పతకాలను దక్కించుకున్నారు. చివరిరోజు భారత్‌కు నాలుగు స్వర్ణ, రెండు రజత పతకాలతో సహా మరో ఐదు కాంస్య పతకాలు దక్కాయి. దీంతో ఈ టోర్నీలో భారత్‌కు దక్కిన పతకాల సంఖ్య 43కు చేరింది. ఈ క్రమంలోనే భారత్ పతకాల పట్టికలో 2వ స్థానంలో నిలిచింది. ఇక కజకిస్తాన్ జట్టు అగ్రస్థానంతో, ఉజ్బెకిస్తాన్ జట్టు మూడో స్థానంలో ముగించాయి.

# చెత్త ఆటతో తేలిపోయిన చెన్నై



తొలిఅడుగుఐపిఎల్‌లో కళ్లు చెదిరే రికార్డు కలిగిన చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె) సీజన్ 2025లో మాత్రం చెత్త ఆటతో అభిమానులను పూర్తిగా నిరాశ పరిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి సిఎస్‌కె పేలవమైన ఆటతో తేలిపోయింది. వరుస ఓటములతో ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి ముంబై ఇండియన్స్ ఓడించి చెన్నై టైటిల్ వేటకు శ్రీకారం చుట్టింది. కానీ తర్వాతి మ్యాచుల నుంచి చెన్నై ఆట పూర్తిగా మారిపోయింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో చెత్త ప్రదర్శనతో వరుస ఓటములను చవిచూసింది. ఇతర జట్లతో పోల్చితే సిఎస్‌కె బ్యాటింగ్, బౌలింగ్ అంశాల్లో చాలా బలంగా ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే బ్యాటర్లు, బౌలర్లు జట్టులో ఉన్నారు. అయినా చెన్నైకి చేదు అనుభవం తప్పలేదు. రచిన్ రవీంద్ర, రాహుల్ త్రిపాఠి, శివమ్ దూబె, రుతురాజ్ గైక్వాడ్, దీపక్ హుడా, సామ్ కరన్, మహేంద్ర సింగ్ ధోనీ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ వంటి అగ్రశ్రేణి ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. ఇంత మంది స్టార్లు జట్టుకు అందుబాటులో ఉన్నా ఫలితం లేకుండా పోయింది. ఆటగాళ్లు తమవంతు పాత్రను సమర్థంగా పోషించక పోవడం చెన్నై దుస్థితికి కారణమని చెప్పాలి. రచిన్ రవీంద్ర ఆరంభంలో బాగానే ఆడినా తర్వాత తేలిపోయాడు. కెప్టెన్ రుతురాజ్ గాయం వల్ల టోర్నమెంట్ నుంచి అర్థాంతరంగా తప్పుకోవాల్సి వచ్చింది.

# రోహిత్, రికెల్టన్ అర్ధసెంచరీలు



తొలిఅడుగువరుస విజయాలతో ప్రత్యర్థి జట్లకు వణికిస్తున్న ముంబయి జట్టు జైపూర్‌లోనూ రాజస్తాన్‌పై అదరగొట్టింది. ఓపెనర్లు రోహిత్ శర్మ, రికెల్టన్ అర్ధసెంచరీలకి తోడు.. కెప్టెన్ హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 2వికెట్ల నష్టానికి 217పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రాజస్తాన్ జట్టు 16.1ఓవర్లలో 117పరుగులకే కుప్పకూలింది. బౌల్ట్, కరణ్ శర్మకు మూడేసి, బుమ్రాకు రెండు, దీపక్ చాహర్, హార్దిక్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబయిని ఓపెనర్లు ఆదుకున్నారు. రికెల్టన్(61బీ 38బంతుల్లో 7ఫోర్లు, 3సిక్సర్లు), రోహిత్ శర్మ(53బీ 36బంతుల్లో 9ఫోర్లు) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 116పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ జోడీని రాజస్తాన్ బౌలర్ తీక్షణ విడదీశాడు. ఆ తర్వాత కెప్టెన్ రియాన్ పరాగ్.. రోహిత్ శర్మను ఔట్ చేయడంతో ముంబయి జట్టు 123పరుగుల వద్ద రెండో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత సూర్యకుమార్ యాదవ్(48బీ 23బంతుల్లో 4ఫోర్లు, 3సిక్సర్లు), హార్దిక్(48బీ 23బంతుల్లో 6ఫోర్లు, సిక్సర్) మరో వికెట్ కోల్పోకుండా ధనాధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. వీరు 3వ వికెట్‌కు ఏకంగా 94పరుగులు జతచేసి ముంబయి జట్టు 200కు పైగా పరుగులు చేసేందుకు దోహదపడ్డారు. దీంతో ముంబయి జట్టు నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 2 వికెట్ల నష్టానికి 217పరుగులు చేసింది. రాజస్తాన్ బౌలర్లు తీక్షణ, రియాన్ పరాగ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. భారీ ఛేదనలో భాగంగా రాజస్తాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ రెండో బంతికి డకౌట్ కాగా.. జైస్వాల్ 13 పరుగులు చేశాడు. లోయర్ ఆర్డర్‌లో ఆర్చర్(30) మినహా మిగిలిన ఏ ఒక్క బౌలర్ రాణించలేకపోయాడు. ఈ గెలుపుతో ముంబయి జట్టు 14పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి ఎగబాకింది.

# ముంబైకి వరుసగా ఆరో విజయం



తొలిఅడుగు ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసు నుంచి రాజస్థాన్ రాయల్స్ కూడా వెనుదిరిగింది. గుజరాత్‌పై వారెవా.. అనే రీతిలో చెలరేగిన ఈ జట్టు తమ తర్వాతి మ్యాచ్‌లోనే పూర్తిగా చేతులెత్తేసింది. అటు బౌలింగ్.. ఇటు బ్యాటింగ్‌లోనూ విఫలమై ముంబై ఇండియన్స్ చేతిలో 100 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. దీంతో ఈ జట్టు ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకొంది. అటు తొలి ఐదు మ్యాచుల్లో నాలుగింటిని కోల్పోయిన ముంబై ఇండియన్స్.. ఆ తర్వాత వరుసగా ఆరో విజయాన్ని ఖాతాలో వేసుకోవడం విశేషం. అలాగే 14 పాయింట్లతో పట్టికలో టాప్‌నకు చేరింది. గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ముంబై 20 ఓవర్లలో 2 వికెట్లకు 217 పరుగులు చేసింది. ఓపెనర్లు రికెల్టన్ (61), రోహిత్ (53) అర్ధసెంచరీలు సాధించగా సూర్యకుమార్ (48 నాటౌట్), హార్దిక్ (48 నాటౌట్) వేగం కనబర్చారు. ఆ తర్వాత ఛేదనలో రాజస్థాన్ 16.1 ఓవర్లలో 117 పరుగులకు కుప్పకూలింది. ఆర్చర్ (30) టాప్ స్కోరర్. కర్ణ్, బౌల్ట్‌లకు మూడేసి, బుమ్రాకు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రికెల్టన్ నిలిచాడు. తమ చివరి మ్యాచ్‌లో 210 పరుగులను 15.5 ఓవర్లలోనే పూర్తి చేసిన రాజస్థాన్.. ఈసారి 217 పరుగుల ఛేదనలో అతికష్టంగా 100 పరుగులను దాటించి 16.1 పరుగులకే కుప్పకూలింది. కానీ అంతకుముందు ఈ లక్ష్య ఛేదనలో 14 ఏళ్ల ఓపెనర్ వైభవ్ పటిష్ట బౌలింగ్ లైనప్ కలిగిన ముంబైని ఎలా ఎదుర్కొంటాడోనని అంతా ఎదురుచూశారు. కానీ ఎలాంటి అద్భుతాలూ జరుగలేదు. తొలి ఓవర్‌లోనే వైభవ్‌ను పేసర్ చాహర్ డకౌట్‌గా పంపి ఆర్ఆర్‌కు షాకిచ్చాడు. ఇక రెండు సిక్సర్లతో జోరు మీదున్న జైస్వాల్ (13), రాణా (9)లను బౌల్ట్ అవుట్ చేయగా.. ఆ తర్వాత బుమ్రా వరుస బంతుల్లో పరాగ్ (16), హెట్‌మయెర్ (0)ల పనిబట్టాడు. దీంతో ఐదు ఓవర్లు కూడా పూర్తి కాకుండానే రాజస్థాన్ 47/5 స్కోరుతో నిలిచింది. అయినా పవర్‌ప్లేలో జట్టు 62 పరుగులు సాధించడం గమనార్హం. మిగిలిన ఆటగాళ్లను కూడా ముంబై బౌలర్లు చకచకా అవుట్ చేయడంతో 12 ఓవర్లలోనే 91/9 స్కోరుతో నిలిచింది. చివర్లో ఆకాశ్ (4 నాటౌట్)ను అండగా చేసుకుని ఆర్చర్ చెలరేగడంతో కనీసం వంద పరుగులైనా దాటగలిగింది. 17వ ఓవర్ తొలి బంతికి ఆర్చర్‌ను బౌల్ట్ అవుట్ చేయడంతో 23 బాల్స్ ఉండగానే ఆర్ఆర్ ఆట ముగిసింది.